క్లుప్తంగా

‘రైతుబంధు’కు దరఖాస్తులు చేసుకోండి

అశ్వారావుపేటరూరల్: రైతుబంధు పథకం పొందేందుకు అర్హులైన రైతులు దరఖాస్తులు చేసుకోవాలని ఏవో నవీన్ కోరారు. ఈ మేరకు ఆయన గురువారం మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధు పథకం కింద సాయం పొందడానికి, కొత్తగా పట్టాదారు పాసు పుస్తకాలు పొందిన రైతులు అన్ని ఆధారాలతో స్థానిక వ్యవసాయం శాఖ కార్యాలయంలో దరఖాస్తులు అందించాలన్నారు. దరఖాస్తుతోపాటు తప్పనిసరిగా పట్టాదారు పాసు పుస్తకం, బ్యాంక్ ఖాతా, ఆధార్ జిరాక్స్‌లను సమర్పించాలని, మరిన్ని వివరాల కోసం క్లస్టర్ ఏఈఓలను సంప్రదించాలని సూచించారు.

అన్నపురెడ్డిపల్లి: మండలంలో నూతనంగా పట్టాదారు పుస్తకాలు పొందిన రైతులు రైతు బంధుకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి అనూష గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రైతుబంధు కోసం ఆధార్‌కార్డు, పట్టాదారు పాసుపుస్తకం, బ్యాంక్ అకౌంట్, అప్లికేషన్ ఫారంను ఏఈఓలకు అందజేయాలని కోరారు.

కళాశాలలో చేరితే రూ.5 వేలు

అశ్వాపురం: తల్లిదండ్రులు లేని లేదా ఇద్దరిలో ఎవరో ఒకరు లేని విద్యార్థులు అశ్వాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరితే రూ.5వేలు అందేలా చూస్తామని ఆ కళాశాల ప్రిన్సిపల్ సత్యప్రకాశ్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. గౌతమీస్ఫూర్తి ఫౌండేషన్ ద్వారా మణుగూరు భారజల కర్మాగారం ఉద్యోగులు ప్రతి ఏడాదీ ఈ నగదు అందజేస్తున్నారని, అందులో భాగంగా గత ఏడాది ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున 25 మంది విద్యార్థులకు రూ.1,25,000 ఆర్థిక సాయం అందజేసినట్లు వెల్లడించారు. మండలంలో తల్లిదండ్రులు లేని విద్యార్థులు ఎవరైనా ఉంటే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ తీసుకుని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రిన్సిపల్ కోరారు.

ఫారెస్ట్ సిబ్బందితో వాగ్వాదం

భద్రాచలంటౌన్: కూనవరం రోడ్డులో అటవీ శాఖ కార్యాలయం ముందు గురువారం ఓ చిరువ్యాపారి ఫుట్‌పాత్‌పై రేకుల షెడ్‌ను ఏర్పాటు చేస్తున్న క్రమంలో అటవీ శాఖ సిబ్బంది నిర్మాణాన్ని అడ్డుకున్నారు. దీంతో ఆ వ్యాపారి, అతని బంధువులు వారితో వాగ్వాదానికి దిగారు. అటవీ శాఖ ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవడంతో నిర్మాణ పనులను ఆ వ్యాపారి తాత్కాలికంగా నిలిపివేశాడు.

అశ్వారావుపేటలో తొలకరి వాన

అశ్వారావుపేటరూరల్: అశ్వారావుపేట మండల వ్యాప్తంగా గురువారం రాత్రి తొలకరి వాన కురిసింది. మూడు రోజులుగా వాతావరణం చల్లబడినా చిరు జల్లులే పడుతున్నాయి. తొలకరి వర్షం కోసం రైతులు మూడు వారాలుగా ఎదురుచూస్తుండగా ఎట్టకేలకు వాన పడటంతో హర్షం వ్యక్తమవుతోంది. ఇంతకాలం ఉక్కపోత, ఎండలతో సతమతమైన ప్రజలు కూడా ఊపిరి పీల్చుకున్నారు.

వ్యవసాయ విద్య గొప్పది

అశ్వారావుపేట: అన్ని విద్యల్లో వ్యవసాయ విద్య చాలా గొప్పదని, డాక్టర్ సీటు మిస్ అయ్యి వ్యవసాయ బీఎస్సీలో చేరినవారు దిగులు చెందాల్సిన పని లేదని మోటివేషనల్ స్పీకర్ జి.వెంకటేశ్వరబాబు అన్నారు. స్థానిక వ్యవసాయ కళాశాల టాక్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ ఎం.రాంప్రసాద్, డాక్టర్ ఐ.కృష్ణతేజ నిర్వహణలో వ్యక్తిత్వ వికాసంపై మొదటి సంవత్సర విద్యార్థులకు శిక్షణ నిర్వహించారు. విద్యార్థులలోని వెనుకబాటు తనం తొలగించేందుకు వెంకటేశ్వర బాబు మాట్లాడుతూ.. విద్యార్థులు బహిరంగ ప్రదేశాల్లో నిర్భయంగా మాట్లాడేందుకు కావలసిన లక్షణాలను వివరించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వెంకన్న మాట్లాడుతూ.. విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని వారి కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవలని సూచించారు. కార్యక్రమంలో బోధనా సిబ్బంది జాంబమ్మ, రెడ్డిప్రియ, రమేష్, కాడా సిద్ధప్ప, కె.శిరీష, టి.శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సెమీస్కిల్డ్ వర్కర్లుగా గుర్తించాలి

మణుగూరురూరల్: సింగరేణి సంస్థలో పని చేస్తున్న బెల్ట్ క్లీనింగ్, షేల్ పికింగ్ కాంట్రాక్ట్ కార్మికులను సెమిస్కిల్డ్ వర్కర్లుగా గుర్తించాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఇఫ్టూ) ఏరియా అధ్యక్షుడు మంగీలాల్ సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మణుగూరు ఏరియాలోని కేసీహెచ్‌పీ డీజీఎం(ఈఅండ్ఎం) మధన్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంగీలాల్ మాట్లాడుతూ.. ఏళ్ల తరబడి బొగ్గు నాణ్యతలో కీలక పాత్ర పోషిస్తున్న బెల్ట్‌క్లీనింగ్, సేల్ పికింగ్ కార్మికులను సెమిస్కిల్డ్ వర్కర్లుగా గుర్తించాలని కోరారు. కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మికులు సంజీవరావు, వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, కృష్ణ, లింగయ్య, నరసింహారావు, జానయ్య, రవి, చలమయ్య, ఆనందబాబు, వీరయ్య, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

అమరవీరులకు ఘన నివాళి

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో చివరి రోజైన గురువారం.. రాష్ట్ర సాధనకు అసువులుబాసిన అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించారు. పలు ప్రాంతాల్లో వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేసి ఘనంగా నివాళులర్పించారు. మండల కేంద్రాల్లోని మండల పరిషత్ కార్యాలయాల్లో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి అమరులను స్మరించుకున్నారు. ప్రజాప్రతినిధులతో కలసి అధికారులు సంస్మరణ సభల్లో పాల్గొని తెలంగాణ కోసం అనేకుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. అమరవీరుల స్మారకస్థూపాలు, చిత్రపటాల వద్ద పూలజల్లులు కురిపించారు. ఉద్యమనేత సీఎం కేసీఆర్ ప్రభుత్వం అమరవీరుల కుటుంబాలకు అడుగడుగునా అండగా నిలుస్తోందని ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు అన్నారు. – సాక్షి నెట్‌వర్క్


గుండాల: ఎంపీపీ సత్యం అధ్వర్యంలో అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం


మణుగూరురూరల్: అమరవీరుల స్తూపం వద్ద నివాళి అర్పిస్తున్న విప్ రేగా కాంతారావు


బూర్గంపాడు: తెలంగాణ ఉద్యమకారులను సన్మానిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


దమ్మపేట: పార్కలగండి ఆశ్రమ పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఐటీడీఏ డీడీ


అశ్వారావుపేట: ఉద్యమ నాయకులను సన్మానిస్తున్న ఎంపీపీ శ్రీరామ్మూర్తి


అన్నపురెడ్డిపల్లి: సభలో మౌనం పాటిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు


దుమ్ముగూడెం: అమరవీరుల చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

కళాశాలలో మెజిస్ట్రేట్ తనిఖీ

మణుగూరురూరల్: రాష్ట్ర లీగల్ ఎయిడ్ అథారిటీ ఆదేశాల మేరకు జిల్లా లీగల్ సెల్ ఎయిడ్ అథారిటీ సూచనల మేరకు మణుగూరు ఫస్ట్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్, మండల లీగల్ ఎయిడ్ అథారిటి చైర్మన్ ఎం.వెంకటేశ్వర్లు గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి తనిఖీ చేశారు. కళాశాల తరగతి గదులు, విద్యార్థుల సంఖ్య, విద్యార్థుల సౌకర్యార్థం సమకూర్చిన వసతులను పరిశీలించారు. తరగతి గదులు, కార్యాలయ కారిడార్ కృంగిపోయి ఉన్న విషయాన్ని ఆయన గుర్తించారు. అనంతరం విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన మరుగుదొడ్లు అధ్వానంగా ఉండడంపై కళాశాల సిబ్బందిని ఆరా తీశారు. కార్యక్రమంలో మణుగూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేదరమెట్ల శ్రీనివాసరావు, లీగల్ ఎయిడ్ కౌన్సిలర్ కవిత, న్యాయవాదులు కుర్మ విజయ్‌రావు, కందిమళ్ల నరసింహారావు, రామ్మోహన్‌రావు, పోశం భాస్కర్, శైలజ, వాసవి, సర్వేశ్వరరావు, రుద్ర వెంకట్, కోర్టు సిబ్బంది, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

అశ్వాపురం: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను మణుగూరు కోర్టు ఫస్ట్‌క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు గురువారం సందర్శించారు. కళాశాలలో టాయిలెట్లు, తరగతి గదులను పరిశీలించి ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులతో మాట్లాడారు. కళాశాలలో నెలకొన్న సమస్యలు తెలుసుకున్నారు. కళాశాలలో తాగునీరు సమస్య, స్కావెంజర్, అటెండర్, స్వీపర్ పోస్టులు లేకపోవడం బాధాకరమన్నారు. తాగునీటి సమస్యను ప్రిన్సిపల్ సత్యప్రకాష్ న్యాయమూర్తికి వివరించారు. కళాశాలలో విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న కంప్యూటర్ కోర్సు, స్పోకెన్ ఇంగ్లీష్ వంటి ప్రత్యేక తరగతుల నిర్వహణపై ప్రిన్సిపల్ సత్యప్రకాష్‌ను ప్రత్యేకంగా అభినందించారు.


అశ్వాపురం: కళాశాలలో ప్రిన్సిపాల్‌తో మాట్లాడుతున్న న్యాయమూర్తి వెంకటేశ్వర్లు

భద్రాచలంఅర్బన్: తెలంగాణ హైకోర్టు ఆదేశాల మేరకు భద్రాచలం ఇన్‌చార్జ్ న్యాయమూర్తి వెంకటేశ్వర్లు కళాశాలలను తనిఖీలు చేసేందుకు ఓ కమిటీని గురువారం ఏర్పాటు చేశారు. అనంతరం ఈ కమిటీ భద్రాచలం, బూర్గంపాడు పరిధిలోని జూనియర్ కళాశాలలను తనిఖీ చేసి, కళాశాలలో విద్యార్థులకు ఉండాల్సిన కనీస వసతులు ఉన్నాయా లేదా అనే విషయంపై ఆరా తీశారు. ఈ మేరకు ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు, విద్యార్థులతో మాట్లాడారు. కమిటీలో న్యాయవాదులు అవులూరి సత్యనారాయణ, మహేశ్వరరావు, నాగరాజు, కోర్టు సిబ్బంది రామచంద్రరావు, కళాశాలు ప్రిన్సిపాల్‌లు కృష్ణవేణి, చీన్య, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

బీఎస్పీ అభివృద్ధికి కృషి చేయాలి

దుమ్ముగూడెం: మండలంలో బహుజన్ సమాజ్ పార్టీ అభివృద్ధికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఇర్ప రవికుమార్ పిలుపునిచ్చారు. గురువారం మండల కమిటీ సమీక్ష సమావేశం మండలంలోని శ్రీనగర్ కాలనీ గ్రామంలో మండల అధ్యక్షుడు కంచర్ల సింహాద్రి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రవికుమార్ మాట్లాడుతూ.. రాబోవు రోజుల్లో గెలుపే లక్ష్యంగా అన్ని వర్గాలను కలుపుకుపోవాలని, పాలకుల మోసాలను తెలియజేస్తూ ముందుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిద దామోదర్, జిల్లా కార్యదర్శి ఇల్లందుల శేషవతారం, భద్రాచలం నియోజకవర్గ కోశాధికారి కొప్పుల రాంబాబు, మండల నాయకులు సొంది వెంకటరాజు, కొప్పుల నారాయణ, కనుక సాగర్, పాడుతూరి రవీంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీతోనే రాజ్యాధికారం

అశ్వారావుపేటరూరల్: బీఎస్పీ పార్టీ అధికారంలోకి వస్తేనే రాజ్యాధికారం, బహుజనులకు సంక్షేమ పథకాలు అందుతాయని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మడకం ప్రసాద్‌దొర అన్నారు. మండలంలోని దురదపాడు, గాద్రాల గ్రామాల్లో గురువారం ఇంటింటికీ వెళ్లి ఓటు హక్కు వినియోగం, ఈవీఎంలో ఓటు వేసే పద్ధతి గురించి గిరిజనులకు అవగాహన కల్పించారు. రాజ్యాధికారం కోసం బీఎస్పీని ఎన్నికల్లో ఆదరించాలని కోరారు. గొల్లమందల పెంటయ్య, గొంది ప్రసాద్, బాబురావు, వెంకటేశ్ పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం


ములకలపల్లి: వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ సాయికల్యాణ్

దమ్మపేట: మండల పరిధిలోని పార్కలగండి బాలుర ఆశ్రమ పాఠశాలలో గురువారం పట్వారిగూడెం ప్రభుత్వ ఆస్పత్రి వైద్యుడు దివాకర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మొత్తం 65 మంది విద్యార్థులకు జ్వర సంబంధిత పరీక్షలు నిర్వహించారు. ఎవరికీ వైరల్ సంబంధిత జ్వరాలు లేవని నిర్ధారించారు. తగిన మందులను పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ దివాకర్ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ధర్మా, హెల్త్ సూపర్వైజర్ బషీరుద్దీన్, ఏఎన్‌ఎం రామలక్ష్మి, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

అశ్వాపురం: మండల పరిధిలోని మల్లెలమడుగు గ్రామంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సంకీర్తన ఆదేశాల మేరకు గురువారం గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటి సర్వే చేసి జ్వరంతో బాధపడుతున్న వారి రక్త నమూనాలు సేకరించారు. నీటి నిల్వలు ఉన్న చోట టెమోఫాస్ చేశారు. స్థానికులకు నీటి నిల్వ, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఎంపీఓ శ్రీనివాస్ గ్రామాన్ని సందర్శించి వైద్య శిబిరాన్ని పరిశీలించి పారిశుద్ధ్య కార్యక్రమాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోడి కృష్ణవేణి, హెచ్‌వీ.శకుంతల, ఏఎన్‌ఎం లలిత, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ములకలపల్లి: మండల పరిధిలోని తిమ్మంపేట సబ్ హెల్త్ సెంటర్ పరిధిలోని చలమన్ననగర్ గ్రామంలో గురువారం మంగపేట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. స్థానిక వైద్యాధికారి సాయికల్యాణ్ సుమారు 100 మందిని పరీక్షించి, 15 మందిని జ్వరపీడితులుగా గుర్తించారు. వీరికి రక్తపరీక్షలు నిర్వహించి, ఆరోగ్య జాగ్రత్తలు వివరించారు. హెల్త్ సూపర్‌వైజర్ శ్రీకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ హనుమంతరావు, ఎంఎల్‌హెచ్‌పీ దేవీకిషోరి, ఏఎన్‌ఎం రమాదేవి, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలకు ట్యాబ్‌లు పంపిణీ


మణుగూరురూరల్: ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్న జిల్లా అధికారి నాగరాజుశేఖర్

మణుగూరురూరల్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ విడుదల చేసిన ట్యాబ్‌లను మండలంలోని ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు గురువారం ఎంఆర్‌సీ కార్యాలయంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి నాగరాజుశేఖర్, సతీష్‌కుమార్, ఎంఈఓ వీరస్వామిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం 950 ట్యాబ్‌లను మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ విద్యాసంవత్సరం నుంచి పాఠశాలలకు సంబంధించిన వివరాలన్నింటినీ ట్యాబ్‌ల ద్వారా నివేదించాలని సూచించారు. తద్వారా వివరాలు జిల్లా, రాష్ట్ర కార్యాలయాలకు సత్వరంగా చేరుతాయన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవికుమార్, కోటేశ్వరరావు, విష్ణు, వస్రం, హతిరాం, శేఖర్, బ్రహ్మయ్య, రాందాస్, రామకృష్ణ, జిల్లా ఎంఐఎస్ కోఆర్డినేటర్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలంటౌన్: భద్రాచలం మండలంలోని ఎంపీపీఎస్, యుపీఎస్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ట్యాబులను జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సతీష్ గురువారం అందజేశారు. మండలంలోని తొమ్మిది పాఠశాలలకు 10 ట్యాబులను పంపిణీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంఈఓ నీరజ, టెక్నికల్ అధికారి మోహన్, సీసీఓ బేబీ కుమారి, సీఆర్‌పీ గోపికృష్ణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం: మండలంలోని 73 పాఠశాలల ఉపాధ్యాయులకు ఎంపీపీ రేసు లక్ష్మి, జెడ్పీటీసీ తెల్లం సీతమ్మలు గురువారం పంపిణీ చేశారు. సర్వశిక్ష–సమగ్ర శిక్షా, హైదరాబాద్ వారు ఈ ట్యాబ్‌లను అందజేశారు. విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల వివరాలు, వారి హాజరు, ఉచిత పాఠ్య పుస్తకాల వివరాలు, మధ్యాహ్న భోజనం పథకం, ఉచిత దుస్తుల పంపిణీ వివరాలను నమోదు చేయడమే ఈ ట్యాబ్ పంపిణీకి ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ యంఈఓ కేవీ కాంతారావు, కాంప్లెక్స్ హెచ్‌యంలు మేరీశ్రీ, అప్కా శంకర్, ఎంఆర్‌సీ ఏజే ప్రభాకర్, సీఆర్పీలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆకతాయిలపై చర్యలేవి?

అశ్వాపురం: మండల కేంద్రంలోని అశ్వాపురం జిల్లా పరిషత్ పాఠశాలకు విద్యార్థులు రాకపోకలు సాగిస్తున్న సమయంలో కొందరు ఆకతాయిలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. సైలెన్సర్ లేని బైక్‌లతో పెద్ద పెద్ద శబ్దాల చేస్తూ పాఠశాల ఆవరణ చుట్టూ చెక్కర్లు కొడుతున్నారు. విద్యార్థులను అసౌకర్యానికి గురి చేస్తూ అసభ్యంగా ప్రవర్తిస్తున్నారు. పోలీసులు దృష్టి సారించి ఆకతాయిలపై చర్యలు తీసుకోవాలని హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు కోరుతున్నారు. సమస్యపై ఎస్సై జితేందర్‌ను వివరణ కోరగా.. మండలంలోని అన్ని పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఆకతాయిలపై తగు చర్యలు తీసుకుంటామని, అసౌకర్యానికి గురైన సందర్భంగా వెంటనే 100కు డయల్ చేసి సమాచారం అందించాలని సూచించారు.

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా మధు



చండ్రుగొండ: ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా అయన్నపాలెం గ్రామానికి చెందిన నారపోగు మధు ఎంపిక య్యారు. ఈ మేరకు జిల్లా కమిటీ నుంచి గురువారం నియామకపు లేఖ విడుదలవగా.. అశ్వరావుపేట, కొత్తగూడెం నియోజకవర్గాల సంఘం బాధ్యులు కొలికపోగు వెంకటేశ్వర్లు, ఏపూరి వెంకటేశ్వర్లు మధుకు ఆ లేఖను అందించారు. మధు ఎన్నికపట్ల సంఘం జిల్లా నాయకులు చాపలమడుగు వెంకటేశ్వర్లు, మండల నాయకులు గద్దల విజయ్, రెడ్డిపోగు సురేష్, కొండ్రు కుమార్, ఎస్.ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

దుమ్ముగూడెం: ట్రైబల్ వేల్ఫేర్ జీపీఎస్ తోగ్గూడెం పాఠశాలలోని విద్యార్థులకు పంచాయతీ సర్పంచ్ కట్టం కృష్ణ గురువారం ప్లేట్లు పంపిణీ చేశారు. వీటిని సమకూర్చిన గ్రామ పెద్దలు, యువకులను సర్పంచ్ అభినందించారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ వెంకట్, పాఠశాల హెచ్‌ఎం బి.రవి, ఉపాధ్యాయులు నరేందర్, బుల్లమ్మ, ముద్దరాజు, ముత్త తదితరులు పాల్గొన్నారు.

ఎంపీఓకు వినతి

దమ్మపేట: చలో కలెక్టరేట్ కార్యక్రమానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ, మండల పరిధిలోని ఏఐటీయూసీ అనుబంధ పంచాయతీ కార్మికులు, మండల పంచాయతీ అధికారి రామారావుకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పంచాయితీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం రూ.24వేలు ఇవ్వాలని కోరుతూ.. ఈ నెల 24వ తేదీన కొత్తగూడెంలో చలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించనున్నామని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు పందేటి చెన్నారావు, గొర్రెపాటి బసవయ్య, నాగమణి, అన్నవరం పాల్గొన్నారు.

కాంగ్రెస్ తీరు సరికాదు..

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనంపై బీఆర్‌ఎస్ మండల కమిటీ ఓ ప్రకటనలో తీవ్రంగా ఖండించింది. సీఎం కేసీఆర్ తెలంగాను అభివృద్ధి పథంలో నడిపిన్నారని అన్నారు. దశాబ్ది ఉత్సవాలకు వస్తున్న విశేష స్పందన చూసి ఓర్వలేక కాంగ్రెస్ నేతలు ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నట్లు వారు విమర్శించారు.

పంట కాలువ కాదు.. తాగునీరే.!

అశ్వారావుపేటరూరల్: ఈ దృశ్యాన్ని చూసి ఇదేదో పంట కాలువ అనుకుంటే పొరపాటే. పైపులైన్ లీకేజీ కారణంగా తాగునీరు ఇలా పంట కాలువలా పారుతోంది. మండలంలోని వినాయకపురం నుంచి ఆసుపాక గ్రామానికి వెళ్లే తాగునీటి పైపులైన్ లీకై తాగునీరు వృథాగా పోతుంది. కొద్ది రోజుల క్రితం గ్రామ సమీపంలో పైపులైను ధ్వంసం కాగా, అప్పటి నుంచి ఇలా వరద కట్టి తాగునీరు సరిగా సరఫరా కావడం లేదు. అయినప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఇక్కడి స్థానికులు వాపోతున్నారు.


పంట కాలువలా పారుతున్న తాగునీరు

ఇంటింటికీ కరపత్రాల పంపిణీ


భద్రాచలంటౌన్: పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

భద్రాచలంటౌన్: పోలింగ్ బూత్‌లలో నిర్వహిస్తున్న మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా భద్రాచలం పట్టణంలోని బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రధాని మోదీ గత తొమ్మిదేళ్లల్లో ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.

భద్రాచలం మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కుంజా సత్యవతి నాయకత్వంలో కొనసాగిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఎర్రం రాజు బెహరా, నాగబాబు, రామ్మోహన్‌రావు, క్రాంతికుమార్, వెంకన్న, శ్రీనివాస్, సుదర్శన్, ముక్తేశ్వరరావు, కేశవ్, నిఖిల్, సాయి తదితరులు పాల్గొన్నారు.

బూర్గంపాడు: అంజనాపురం గ్రామంలో గురువారం బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించగా.. మోరంపల్లిబంజర సర్పంచ్, బీజేవైఎం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ భూక్యా దివ్యశ్రీ మాట్లాడారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా సీతారామ్ నాయక్, మండల అధ్యక్షుడు సాయిశ్రీను, రాంబాయి, సంగీతరావు, వినోద్‌నాయక్, రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

అశ్వాపురం: బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం మొండికుంట గ్రామంలో ఇంటింటికీ తిరిగి కేంద్ర ప్రభుత్వ పథకాలు, అభివృద్ధిని కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఐకార్ మెంబర్, బీజేపీ రాష్ట్ర నాయకుడు ముస్కు శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. పార్టీ మండల అధ్యక్షుడు తాటిపాముల అయిలయ్య, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కొల్లు లింగారెడ్డి, నాయకులు పాటి వెంకటరెడ్డి, పసునూరి సురేష్, బలబద్ర రామకృష్ణ, కమటం రంగన్న, గోసుల సంజయ్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మణుగూరురూరల్: బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ పున్నం బిక్షపతి ఆధ్వరంయలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాయకులు లింగంపల్లి రమేష్, భూక్యా ప్రసాద్, ఎర్రోజు నాగమణి, బీర రమేష్, రేణుక, కొండ్రు ప్రశాంత్, మున్నాకుమార్ తదితరులు పాల్గొన్నారు.

దమ్మపేట: మండల కేంద్రంలో గురువారం ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేశారు. నాయకులు భూక్యా ప్రసాద్, విశ్వేశ్వరరావు, దారా నాగేశ్వరరావు, జుజ్జూరి శ్రీను, కృష్ణవేణి, చిలకా నరసింహారావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ దోపిడీని అరికట్టాలి

భద్రాచలంఅర్బన్: భద్రాచలం పట్టణంలో కార్పొరేట్ ముసుగులో ఉన్న ప్రైవేట్ పాఠశాలలు తల్లిదండ్రులు, విద్యార్థుల నుంచి బహిరంగ దోపిడీ చేస్తున్నారని ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ నాయకులు మారెడ్డి గణేష్ ఆరోపించారు. ప్రైవేట్ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు, దుస్తులు అమ్మకానికి పెట్టి తల్లిదండ్రుల జేబులకు చిల్లు పెడుతున్నారని విమర్శించారు. విద్యాశాఖ నిబంధనలకు వి రుద్ధంగా అడ్మిషన్ ఫీజుతో పాటు అధిక ఫీజులు చేస్తున్నారని ఆరోపించారు. సదరు కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఫిట్నెస్ లేకుండా బస్సులు నడుపుతున్న స్కూళ్లపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నానిపల్లి ప్రమోద్, తిరుమలరావు, భాను ప్రకాష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

‘పదేళ్ల దగా’పై పోరు

తెలంగాణ రాష్ట్రంలో దశాబ్ద కాలంలో ప్రజలకు అన్యాయమే జరిగిందంటూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం దశాబ్ది దగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా రాష్ట్రం ఏర్పడిన దగ్గర నుంచి నేటివరకు గడిచిన పదేళ్ల కాలంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను పార్టీ నాయకులు ఎండగట్టారు. నిరసనగా 10 తలలతో ఏర్పాటు చేసిన కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ర్యాలీలు నిర్వహించి అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. బీఆర్‌ఎస్ పాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమాల్లో ఆయా ప్రాంతాల్లో ఉన్న ముఖ్య నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యకర్తలను ఉత్సాహపరిచారు. – సాక్షి నెట్‌వర్క్


భద్రాచలం: కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


మణుగూరురూరల్: ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు


అశ్వారావుపేట: తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తూ..